క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక

పుట్టపర్తి అర్బన్: రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, పీడీ అజీంబాషా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల బుక్కపట్నంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో జ్ఞానేంద్రసాయి, ధనుశ్రీ, వరలక్ష్మి, అండర్-19 విభాగంలో సురేష్‌రైనా, గౌతమి, హరిణి సత్తా చాటడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

పరామర్శ



రంగారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తిరూరల్: శ్రీసత్యసాయి జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు డబురువారిపల్లి వెంకట రంగారెడ్డిని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. రెండు రోజుల క్రితం వైఎస్సార్ రైతు భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఆకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు తలెత్తాయి. కార్యక్రమంలో చౌటకుంటపల్లి భాస్కర్‌రెడ్డి, పెమనకుంటపల్లి ఆదినారాయణ రెడ్డి, కడప రాజ, వ్యక్తిగత సహాయకుడు మధుసూధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన సాకే శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా నిలుపుతాం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



నాయకులతో కలిసి బైక్ ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- మున్సిపాలిటీలో రూ.12.60 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్ఫూర్తితో ధర్మవరం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతున్నారు. శుక్రవారం పట్టణంలోని 40 వార్డుల్లో రూ.12.60 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్‌లకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూమిపూజ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం సంక్షేమాన్ని మాత్రమే అందిస్తోందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ధీటుగా సమాధానం ఇచ్చేలా భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ 40 వార్డుల్లో తిరుగుతూ వివిధ వార్డుల్లో పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ధర్మవరం మున్సిపాలిటి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా రూ.46 కోట్లకు పైగా వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైన్‌లను నిర్మించడం జరుగుతోందన్నారు. శివారు ప్రాంత కాలనీలకు ప్రాధాన్యతనిచ్చి మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ఎక్కడా కూడా చిన్నపాటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు చేపడుతామన్నారు. ప్రతి నెలా రూ.60 లక్షలకు పైగా పట్టణ ప్రజల తాగునీరు, విద్యుత్ కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ధర్మవరం ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా నివారించిన ఘనత తమకే దక్కుతుందన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన

జగనన్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తోందని తెలిపారు. ఇప్పటి దాకా నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.2.283 కోట్ల దాకా ప్రజల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్బన్‌హెల్త్ సెంటర్ల నిర్మాణం, రహదారులు, బైపాస్ రోడ్లు, జాతీయ రహదారులు, నాడు-నేడు, జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.6 వేల కోట్ల దాకా ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. ఇవన్నీ తెలిసి ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షాలకు పుట్టగతులు లేకనే నానా యాగి చేసిబురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కుటిల రాజకీయాలు చేస్తున్న టీడీపీతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వైస్ చైర్మెన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్ బేగం, పట్టణ అధ్యక్షుడు నీలూరి ప్రకాష్, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శిలాఫలాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామంలో రూ.2 కోట్ల అంచనాతో నిర్మించిన 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ప్రారంభించారు. తొలుత గ్రామస్తులు, విద్యుత్ అధికారులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి దుశ్శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. పార్టీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు ఇబ్బందులు పడకూడదని అడిగిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్లను సీఎం జగన్ మంజూరు చేశారన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో కరువుతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. కరువు అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే కరువు గుర్తుకు వస్తుందన్నారు. నేడు అలాంటి పరిస్థితులు లేవని తెలిపారు. ఎక్కడ చూసినా చెరువులు, బోరు బావుల్లో పుష్కలంటా నీరు ఉన్నట్లు పేర్కొన్నారు. రైతులు కొత్త తరహా పంటలను సాగు చేస్తున్నారన్నారు. త్వరితగతిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేసిన అధికారులు, సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉచితంగా స్థలం ఇచ్చిన దాత ముబారక్‌ను అభినందించారు. విద్యుత్‌శాఖ డీఈ మోసస్, కన్‌స్ట్రక్షన్ డీఈ మోహనమ్మ, ఏడీ సుబ్రహ్మణ్యం, ఏఈ విశ్వనాథ్, ఎంపీపీ తాతం జగన్మోహన్, వైస్ ఎంపీపీ భారతి, చలపతి, అమానుల్లా, నౌషాద్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాయక్, సర్పంచులు రహంతుల్లా, సుధాకర్, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యం

పుట్టపర్తిరూరల్: ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి 15,16 వార్డుల పరిధిలో వైద్య శిబిరం జరిగింది. వైస్ చైర్మన్ తిప్పన్న, సచివాలయ కన్వీనర్ సూర్యగౌడ్, టౌన్ కన్వీనర్ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి, ఎస్సీసీ భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిమర్రి: మండల పరిధిలోని దాడితోట సమీపంలోని చిత్రావతి నదిలో శుక్రవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ నాగస్వామి తెలిపారు. యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు తలారి గోపాల్, వెంకట కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడిలో హెడ్‌కానిస్టేబుళ్లు నల్లప్ప, సత్యనారాయణ, కానిస్టేబుళ్లు రమేష్, విజయ కుమార్ పాల్గొన్నారు.

బోరు సామగ్రి ధ్వంసం

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం మార్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ శేషాద్రిరెడ్డికి చెందిన బోరు సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు మరోసారి ధ్వంసం చేశారు. శుక్రవారం ఆయన పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ కృష్ణమూర్తికి ఫిర్యాదు చేశారు. గత జనవరి నుంచి ఇప్పటి వరకూ నాలుగు సార్లు తోటలపై దాడి చేయడంతో సుమారు రూ.2 లక్షల వరకూ నష్టం వాటిల్లిందన్నారు. రాతి స్తంభాలు, కేసింగ్ పైపు, సెక్షన్ పైపులు, గేట్ వాల్వ్‌లు, బెండ్లు, కంచె ధ్వంసం చేసి విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లారన్నారు.

శుభకార్యం

నల్లమాడ: మండలంలోని చౌటకుంటపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చెరువు రాజన్న కుమారుడు అహమ్మద్ వివాహం షకీనాతో శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, టీడీ సుదర్శన్‌రెడ్డి, సద్దపల్లి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెమనకుంటపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, నాయకులు గోవిందరెడ్డి, ఎస్. ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించండి

ధర్మవరం రూరల్: వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పోతులనాగేపల్లి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలం బడి క్షేత్ర స్థాయి దినోత్సవాన్ని నిర్వహించారు. ఏడీఏ క్రిష్ణయ్య, సర్పంచ్ మౌనికారెడ్డి, ఎంపీటీసీ రమాదేవి, ఏఓ ముస్తఫా పాల్గొన్నారు.

కనగానపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారాలను అందిచాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ భాగ్యమ్మ, ఏఓ క్రిష్ణకుమారి, ఎంఐఏఓ రవిశేఖర్, సీఎస్‌డీటీ కవిత, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఉన్నారు.

మళ్లీ జగనే రావాలి



కదిరి పట్టణం కుటాగుళ్ల-2 సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

- నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో సంక్షేమం
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి



మంత్రి ఉషశ్రీ చరణ్‌తో ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి బాబు, తదితరులు



పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లిలో బుక్‌లెట్లు అందజేస్తున్న దృశ్యం



బత్తలపల్లి సచివాలయంలో మాట్లాడుతున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి



కొత్తచెరువులో జెండా ఆవిష్కరణ..

తలుపుల: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలని ఎమ్మెల్యే సిద్దారెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం-1లో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. తొలుత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టనటువంటి సంక్షేమ పథకాలను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. సచివాలయ పరిధిలో రూ.28 కోట్ల లబ్ధి చేకూరిన విషయాలను ప్రజలకు వివరంచడం జరుగుతుందన్నారు. ఆర్థిక వెసులు బాటుతో పాటు రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, ఎంపీడీఓ కిరణ్‌మోహన్ రావు, ఈఓపీఆర్డీ శకుంతల, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, సర్పంచులు వెంకటనారాయణ, శ్రీరామ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పథకాలకు రూ.36.61 కోట్ల ఖర్చు..

తనకల్లు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక తనకల్లు-1 సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట గ్రామ సచివాలయంలో పరిధిలో చేపట్టిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. గత నాలుగేళ్ల కాలంలో తనకల్లు-1 గ్రామ సచివాలయ పరిధిలో రూ.36.61 కోట్లను సంక్షేమ పథకాలకు ఖర్చు చేసినట్లు వివరించారు. మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ వైవీ కౌసల్య, ఎంపీడీఓ నరసింహులు, సర్పంచ్ సరస్వతి పాల్గొన్నారు.

కదిరి టౌన్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో కుటాగుళ్ల-2 వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మొదట సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాల పట్టికను చూస్తే సచివాలయ పరిధిలోని దాదాపు 99 శాతం మందికి లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్లలో రూ.2.30 లక్షల కోట్లను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. కమిషనర్ శ్రీహరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఓఆర్డీ అశోక్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాలుగున్నర ఏళ్లలో వెంకటగారిపల్లికి రూ.12.51 కోట్ల లబ్ధి చేకూర్చారన్నారు. కన్వీనర్ నరసారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లిఖార్జున, సర్పంచ్ లక్ష్మీదేవి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మాధవప్ప, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్ నాయక్, నాయకులు నరసింహారెడ్డి, జయరాంరెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: మీ గ్రామంలోని లబ్ధిదారులను కలిసి వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును వివరించండి. ప్రజల మద్దతు కోరాలని గృహసారథులు, పార్టీ నాయకులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బత్తలపల్లి-1, మాల్యవంతం, సంజీవపురం, ఈదుల ముష్టూరు, తంబాపురం గ్రామ సచివాలయాలను సందర్శించారు. గతంలో టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన మోసాలను ఇంటింటికి వెళ్లి వివరించే బాధ్యతను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వరలక్ష్మి, గోపాల్, జయచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ వెంగళరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బయపరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వరయ్య, నరసింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కాశప్ప పాల్గొన్నారు.

బత్తలపల్లి: మీ నియోజకవర్గంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఎలా జరుగుతోంది? ప్రజల నుంచి స్పందన లభిస్తోందా? అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులను రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం అనంతపురం నుంచి తంబళ్లపల్లికి వెళ్తున్న మంత్రి బత్తలపల్లిలో ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీ చరణ్ దంపతులను సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ దంపతులు సాదరంగా ఆహ్వానించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, నాయకులు బండి వీరనారప్ప, పెదయ్య, కిష్టా, పామాల రమేష్, సాకే గోపాల్, సూరీ, సురేష్, రమణ, కమతం శంకర్, షేక్షావలి, శ్రీరాములు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి తెలిపారు. సర్పంచ్ రహంతుల్లా, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్ అలీ, సచివాలయ కన్వీనర్ ఆంజనేయులు, కార్యదర్శి రఫీ, ఏఎల్ఓ బాబ్‌జాన్ పాల్గొన్నారు.

కొత్తచెరువు: కొత్తచెరువు-1 సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప రెడ్డి, నాగరాజు, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు షాజహాన్, ఎంపీటీసీలు రఫీ, ఉప సర్పంచులు యుగంధర్, లక్ష్మీదేవి, సోమశేఖర్‌రెడ్డి, కేశవ, వాల్మీకి శంకర్, అశోక్, కృష్ణమూర్తి, భాస్కర పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్: పుట్టపర్తిలోని కర్ణాటక నాగేపల్లి వార్డు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, సచివాలయ కన్వీనర్, కౌన్సిలర్ సూర్యగౌడ్, కౌన్సిల్ విప్ సాయిగీత, సచివాలయ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాసులు, సాయి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి

నల్లచెరువు: మండల పరిధిలోని ఉబిచర్ల గ్రామం నడింపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రమణప్ప (57) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శుక్రవారం గ్రామానికి విచ్చేసి రమణప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీటీసీ నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం నిడిమామిడి ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు హరిజన పెద్ద గంగప్ప(62) గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు మాబు సాహెబ్, వైస్ ఎంపీపీ రంగన్న, నాయకులు బాలు, కృష్ణ నాయక్, రవి తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో శుక్రవారం ధన్వంతరి స్వామి జయంతి నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ ఆధ్వర్యంలో లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్‌లో ర్యాలీ చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామచంద్ర, కార్యదర్శి ఆంజనేయులు, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, రామంజినేయులు, తిరుపతయ్య, గొట్లూరు మూర్తి, లింగమయ్య, చలపతి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.